క్లుప్తంగా

శైవక్షేత్రాన్ని దర్శించిన గేయ రచయిత అనంతశ్రీరామ్



బాలాత్రిపుర సుందరీ అమ్మవారిని దర్శించుకుంటున్న అనంతశ్రీరామ్

తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలోని వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరీ పీఠాన్ని బుధవారం గేయ రచయిత చేగొండి అనంతశ్రీరామ్, పారిశ్రామికవేత్త గారపాటి తపన చౌదరి దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలాత్రిపుర సుందరీ అమ్మవారికి పూజలు జరిపించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, శాలువా కప్పి, అనంతశ్రీరామ్, తపన చౌదరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

వాసవిలో మహిళా దినోత్సవ వేడుకలు



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న పాలక వర్గం

తాడేపల్లిగూడెం: శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిజిట్ ఆల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ అనే అంశంపై ప్యానెల్ డిస్కషన్ నిర్వహించారు. జాతీయ సాంకేతిక విద్యా సంస్థ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.హిమబిందు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న యాప్‌లను తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఉపయోగించుకుని బయిట పడవచ్చునని తెలిపారు. పాలక వర్గ సభ్యులు గ్రంధి రత్నావతి, దివ్య, అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరక్టర్ చెక్కా అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్‌రావు, కె.పూర్ణిమశర్మ, వైష్ణవి తదితరులు మాట్లాడారు. దిశాయాప్‌పై లఘు నాటిక ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఘనంగా బాలవెంకటేశుని రథోత్సవం

పెంటపాడు: మండలంలోని ఊరచెరువు గట్టున వేంచేసియున్న బాలవెంకటేశ్వరుని కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం ప్రత్యేక పూజలు చేసారు. బుధవారం ఉదయం స్వామివారికి చక్రస్నానం తదితర పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చీమలకొండ సాయి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇళ్లు తొలగించవద్దని వినతి

సాక్షి, భీమవరం: పట్టణంలోని గరగపర్రురోడ్డులోని లంకపేటలోని రోడ్డు ప్రక్కన ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న పేదల ఇళ్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా 75 కుటుంబాలు రోడ్డుపక్కన నివాసముంటున్నాయని రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు తొలగిస్తే ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడతాయన్నారు. దీనికి స్పందించిన మోషేనురాజు మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, పత్తి శంకర్, యడ్ల పుష్పావతి, మైనం చంద్రకళ, జ్యోతి, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా తెప్పోత్సవం



కోలమూరులో తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఉండి: మండలంలోని కోలమూరు ఉన్న సంతాన గోపాలస్వామి కళ్యాణమహోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం రాత్రి నిర్వహించిన తెప్పోత్సవం కన్నుల పండుగలా నిర్వహించారు. బాణసంచా, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించిన తెప్పోత్సవాన్ని భక్తులు వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ ప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్త్రీ స్వశక్తితో ఎదగాలి

ఆకివీడు: మహిళలు స్వ శక్తితో ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని లయన్స్ జోన్ చైర్మన్ నేరెళ్ళ రామ చెంచయ్య చెప్పారు. మండలంలోని దుంపగడప గ్రామంలో ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు, గ్రైండర్లు, విద్యార్థినులకు సైకిళ్లు బుధవారం పంపిణీ చేశారు.



తాడేపల్లిగూడెం పట్టణంలో మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా హెల్త్ అసిస్టెంట్ స్వర్ణను సన్మానిస్తున్న దృశ్యం



తూర్పువిప్పర్రులో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్ అందజేస్తున్న సభ్యులు

తల్లి చదువు.. ఇంటికి వెలుగు



తణుకులో కేకు కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు



అలంపురంలో మహిళలను సన్మానించిన టీబీఆర్ భోగేశ్వరరావు

తాడేపల్లిగూడెం రూరల్: తల్లి చదువుకుంటే ఇంటికి వెలుగునిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం తాడేపల్లిగూడెం పట్టణం గమిని ఫంక్షన్ హాలులో మండల స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జగన్నాథపురం ఈవో కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో వీఎస్.వేణుగోపాల్, మండల పరిషత్ ఏవో సుజాత, మండల ఉద్యాన శాఖ అధికారిణి ప్రియదర్శిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి, జె.బేబి, పంచాయతీ కార్యదర్శి వి.వాణిలు మాట్లాడుతూ తల్లి చదువుకుంటే ఆ కుటుంబంలోని పిల్లలకు అక్షరజ్ఞానం కలుగుతుందన్నారు. తద్వారా నవ సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. మహిళలు విద్యావంతులైన సమాజంలో అన్నిరంగాల్లో ముందుకు ఎదగగలరన్నారు. అలాగే, లింగ సమానత్వం రావాలని ఆకాంక్షించారు. ఆడ, మగ అనే తేడా ఉండరాదన్నారు. తల్లిగా, అత్తగా, చెల్లిగా, భార్యగా ఇలా అనేక పాత్రలను అవలీలగా పోషించగల శక్తి ఒక్క మహిళకే ఉందన్నారు. అనంతరం దిశా యాప్‌పై సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రదర్శించిన స్కిట్ అందరినీ ఆకట్టుకుంది. హెల్త్ విభాగంలో విశేష సేవలందించిన ఆరోగ్య సహాయకురాలు స్వర్ణతో పాటు మరో 20మందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరుగొలను, పెదతాడేపల్లి ఈవో బి.శ్రీనివాసచంద్రరాజు, రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శులు బి.ఫణి కుమార్, వై.హరికిషోర్, బిరుదుకోట రమేష్, డిజిటల్ అసిస్టెంట్ సుధ, వివిధ విభాగాలకు చెందిన మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు అర్బన్‌లో : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి కృషి చేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని అన్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటు నామినేటెడ్ పదవుల్లో 50శాతం మహిళలకు పట్టం కట్టడమే కాకుండా సంక్షేమ ఫలాల లబ్ధిని మహిళల బ్యాంకు ఖాతాల్లోకే జమచేసి మహిళలపట్ల తనకున్న మమకారాన్ని చూపించారని అన్నారు. మహిళందరికీ పదవులు కట్టబెట్టి సమాజంలో మాకు గౌరవాన్ని పెంచిన జగనన్నకు, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావులకు జీవితాంతం రుణపడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి పాల్గొన్నారు.

ఫోన్‌లో శుభాకాంక్షలు చెప్పిన మంత్రి కారుమూరి

తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వస్తున్న సమయంలో హైదరాబాద్‌లోఉన్న రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఫోన్‌లో వీడియో కాల్ ద్వారా వైఎస్సార్‌సీపీ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తిలి జెడ్పీటీసీ అడ్డాల జానకి, తణుకు పట్టణం, అత్తిలి, ఇరగవరం మండలాల మహిళాధ్యక్షులు నూకల కనకదుర్గ, కాకర్ల విశాలాక్షి, మెట్ల కిరణ్మయి, నాయకులు నత్తా కృష్ణవేణి, చంద్రు శ్యామల, ఉండ్రాజవరపు గీత, ఝాన్సీ లారెన్స్ పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి మహిళ

తణుకు టౌన్‌లో : చదువుకున్న మహిళలు సమాజానికి దిక్సూచి వంటి వారని తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ కరుణాకర్ చౌదరి చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలను బుధవారం తణుకు బ్యాంక్ కాలనీలోని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలో విశిష్ట మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రామలక్ష్మీ, పుట్టా విజయశ్రీలను సత్కరించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కోశాదికారి ఆర్జి బాస్కరరావు, సభ్యులు ఎస్ చలపతిరావు, ఎం భారతీరాధాకృష్ణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో...

తణుకు సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో తణుకులోని ఎస్వీఎస్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో విశిష్ట మహిళలను సత్కరించారు. ఈకార్యక్రమంలో సాహితీ సామ్రాజ్యం అధ్యక్షుడు తాడినాడ భాస్కరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ డీ కేశవ రావు, ఇమ్‌పల్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్ కేఎస్‌వీ రామ్ కుమార్, సీహెచ్ కల్యాణి, పీ బాలాశ్రీ, ఎండీ ఆలంగీర్ బాషు, ఎం మోహనరావు, ఎం గాయిత్రీ, హరిప్రియ పాల్గొన్నారు.

స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలి

ఇరగవరం: మండలంలోని ఇరగవరం వైఎస్సార్ కాంతి పథకం, డ్వాక్రా మహిళలు, తూర్పువిప్పర్రు సీపీఐ మహిళ విభాగం, ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎపీఎం టి.పుష్పవతి మాట్లాడుతూ మహిళల పై జరుగుతున్నా దాడులను అరికట్టాలన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. మహిళల హక్కులు చట్టలపై అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నామానా వెంకటేశ్వరరావు, నామాన వెంకట నరసవేణి, గేదెల చెల్లాయమ్మ, మెర్ల వరలక్ష్మీ, గాజుల దుర్గా, ఉల్లి అమ్మాని, అందే దుర్గా, జోన్నల మునమ్మ, సీసీలు , సీఏలు , డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే సమాజ ప్రగతి

పెంటపాడు: ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండలంలోని పలు విద్యా సంస్థలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ పాఠశాలలో హెచ్‌ఎం ఏవీఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థినులకు పలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరచిన వారికి బహుమతులు అందజేసారు. అలంపురం టీబీఆర్ స్కూల్లో సైనిక సంక్షేమసంఘ నాయకులు తనబుద్ధి భోగేశ్వరావు మహిళలను సన్మానించారు. టీబీఆర్ ఇన్‌ఫ్రా సిబ్బంది పాల్గొన్నారు. జట్లపాలెం, పెంటపాడు పంచాయతీ కార్యాలయాల వద్ద మహిళలు, సచివాలయ సిబ్బందిని పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. పలు పాఠశాలల్లో మహిళా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినులను పలువురు సన్మానించారు.

ఐక్య పోరాటాలు ద్వారా సమానత్వాన్ని సాధించుకుందాం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఐక్య పోరాటాలు ద్వారా సమానత్వాన్ని సాధించుకుందామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. సదస్సుకు బి.యశోద అధ్యక్షత వహించారు. మండల కార్యదర్శి పాలపూరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు. స్త్రీలు అన్ని రంగాలలోను అభివృద్ధి చెందాలని ఏపీటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు పి.పద్మ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం, రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్ రాజు, బీవీ నారాయణ, ఎస్‌బీఐ గూడెం బ్రాంచి మేనేజర్ కె.లలిత, మునిసిపల్ మేనేజర్ డి.దివ్య కుమారి ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

స్త్రీలు అన్ని రంగాలలోను అభివృద్ధి చెందాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో బుధవారం ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. తాడేపల్లిగూడెం వశిష్ట లియో క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. లియో క్లబ్ ఆధ్వర్యంలో డెంటల్ డాక్టర్ ఎస్తేర్ కమల ప్రవీణ్‌ను శాలువాతో సత్కరించారు. లియో అధ్యక్షుడు మాధురి, కోశాధికారి సాయి శృతి, ప్రజ్ఞ, చిక్కాల అంబికా పాల్గొన్నారు. పట్టణంలోని గుణ్ణంఫంక్షన్ హాల్‌లోని యోగా సెంటర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. లయన్స్‌క్లబ్ డెమండ్స్ అడ్మిన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ విశ్వ విద్యాలయంలో నిర్వాహకురాలు రమాదేవి, దీప, మణి, భువనేశ్వరిలను సన్మానించారు. గట్టిం మాణిక్యాలరావు, గమిని సుబ్బారావు, ఇంద్రవాణి, చిక్కాల అంబిక, గట్టిం నవీన్ కిషోర్, ప్రవీణ్ కిషోర్, పార్వతి, ఆంజనేయస్వామి పాల్గొన్నారు. వాసవి క్లబ్ డైరెక్టర్స్, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు సహాయ సహకారంతో ఉమెన్స్‌డే సందర్భంగా వీకర్స్‌కాలనీ అర్బన్ సెంటర్‌లో ఏఎన్‌ఎంలను ఘనంగా సత్కరించారు.నిరుపేద మహిళలకు కట్టు మిషన్ అందజేశారు. లయన్స్ క్లబ్ స్పిరిట్ ఆధ్వర్యంలో పట్టణంలోని మునిసిపల్ మహిళా శానిటేషన్ కార్మికులను, లేడి కండక్టర్లు, ఆర్టీసీ మహిళా కార్మికులను సత్కరించారు. కాపునాడు ఆధ్వర్యంలో కాపునాడు జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి సుబ్బలక్ష్మి, సీపీఐ నాయకురాలు బోనం ధనలక్ష్మిలను సత్కరించారు. వాకర్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కురుమళ్ళ వెంకటాచలం అధ్యక్షతన మహిళా దినోత్సవ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కె.లలితను సన్మానించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలకు కుట్టు మిషన్, గ్రైండర్, సైకిల్, నూతన దుస్తులు అందజేశారు. చిన్నం జగదీష్, రామ్మోహన్‌రావు ఉన్నారు.

వైభవంగా సత్యదేవుని కల్యాణం



సత్యదేవుని కల్యాణ వేడుకలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తదితరులు

తాడేపల్లిగూడెం అర్బన్: అన్నవరం రమాసత్యనారాయణ స్వామి (శ్రీసత్యదేవుడు) వారి శాంతి కల్యాణం బలుసులమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో బుధవారం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ సత్యదేవుని రథం మంగళవారం రాత్రి పట్టణానికి చేరుకొని బలుసులమ్మ అమ్మవారి నూతన కల్యాణమండపంలో సత్యదేవుని కల్యాణ ఏర్పాట్లును చేశారు. అన్నవరం దేవస్థానం నుంచి వచ్చిన వేదపండితులు, అర్చకులు స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం చేశారు. కల్యాణం ప్రారంభంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణ పరిసర ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరూ ఆనందంగా ఉండాలనే తలంపుతేనే సత్యదేవుని కల్యాణాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేవస్థానం వేదపండితులు శివరామశర్మ, పురుషోత్తమ శర్మ అర్చకులు ఇంద్రగంటి సుధీర్, పవన్‌లు సత్యదేవుని వేదమంత్రాలతో కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణ కార్యక్రమాలను దేవసానం ఈఓ దామెర కృష్ణారావు, ఆలయ ఇనస్పెక్టర్ సీతారామయ్యలు పర్యవేక్షించారు. బలుసుమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కృష్ణమూర్తి, ఎంఎల్‌సీ అభ్యర్థి వంకా రవీంద్రనాద్, బలుసులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిపోలు రాము, వెలనాటి సత్తిబాబు, రాజా త్రినాథ్, గుండుబోగుల నాగు, పెదప్రోలు వెంకటాచార్యులు, వైఎస్సార్ సీపీ యువనేత కొట్టు విశాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ చట్టాలు



తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను సొసైటీ వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం తాడేపల్లిగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆరుగొలను సొసైటీ వద్ద జరిగిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిక్కాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తూ వారిని చైతన్యపరుస్తోందన్నారు. నామినేటెడ్, ఇతర పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళలకు న్యాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని కొనియాడారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బాదం సూర్యచంద్రరావు, యాతం సత్యనారాయణ, ఆరుగొలను ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు, వట్టూరి నాగులు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని పెద తాడేపల్లి డాక్టర్‌బీఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయం, పెదతాడేపల్లి గాయత్రీ బ్రాహ్మణ కల్యాణ మండపంలోనూ, రూరల్ సర్కిల్ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ డాక్టర్ రాజేంద్ర, ప్రిన్సిపల్ బి.రాజారావు, గాయత్రీ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు పివి.సూర్యానారాయణ మూర్తి, కార్యదర్శి బుద్ధవరపు సత్య వెంకటసుబ్బారావు, కోశాధికారి ప్రవా శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెంటపాడులో స్వచ్ఛసంకల్పం



జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా రోడ్లు ఊడ్చుతున్న సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు

పెంటపాడు: ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యం, ఇంటి శుభ్రతతో పాటు, పరిసరాల శుభ్రతకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పెంటపాడు గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ పేర్కొన్నారు. పెంటపాడు గ్రామంలో 7వ రోజు స్వచ్ఛ సంకల్పం పురస్కరించుకొని బుధవారం పలు వార్డులను శుభ్రం చేశారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు రెండు వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించేందుకు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీధులలో చెత్త వేయకుండా రిక్షాలకు అందించి, డ్రైనేజీలు కలుషితం కాకండా చూసుకోవాలన్నారు. పలు సమస్యలను తెలుసుకొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఆశయాలకు అనుగుణంగా ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణల సూచనల మేరకు వారంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నల్లమిల్లి విజయానందరెడ్డి, కర్రి వరహాలరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కొవ్వూరి విజయభాస్కరరెడ్డి, కొలుపూరి శివ, చదలవాడ శ్రీను గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

మీనవిల్లూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న సర్పంచ్ చింతపల్లి లక్ష్మి దంపతులు

పెంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న వృద్ధులు, చిన్నారి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మీనవిల్లూరు గ్రామ సర్పంచ్ చింతపల్లి లక్ష్మి కోరారు. వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర వృద్ధులు, చిన్నారులైన 178 మందికి పరీక్షలు చేసారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేసారు. బీసీ సంఘ నాయకులు చింతపల్లి శ్రీనివాస్, ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్న ఫ్యామిలీ వైద్యసేవలు, వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాల్లో భాగంగా ఆకుతీగపాడు గ్రామంలో మంగళ, బుధవారాల్లో ముదునూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి వైద్యపరీక్షలు చేసారు.ఈ కార్యక్రమంలో డా.వై. రాజేంద్రప్రసాద్ సూపర్‌వైజర్ ప్రసాద్, సత్యనారాయణ, వై. సునంద, వీవీ రత్నం రమణ, విజయ శాంతి, 104 డీఈవో మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లంరాజు వర్ధంతిలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్



పుల్లంరాజు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

పెంటపాడు: చింతపల్లి సర్పంచ్ ఇందుకూరి శాంత కుమారి భర్త ఇందుకూరి పుల్లంరాజు ప్రథమ వర్థంతి కార్యక్రమం బుధవారం చింతపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పాల్గొని పుల్లంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, తణుకు మాజీ ఎమ్మెల్యే ముళ్లపూడి కృష్ణారావు, పెంటపాడు సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు దేవ వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులైన ఇందుకూరి కాశీ విశ్వనాథరాజు, ఇందుకూరి సోమరాజులను పరామర్శించారు.

పార్టీ గెలుపునకు కృషి చేస్తా



కావాడి శివను అభినందిస్తున్న మంగరాజు

తాడేపల్లిగూడెం అర్బన్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కావాడి శివ తెలిపారు. తనకు జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చిన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశానుసారం పార్టీకి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. ఈ సందర్భంగా కావాడి శివకు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు శుభాకాంక్షలు తెలిపారు.